విద్యా రంగానికి పెద్ద పీట


కనిగిరి: ట్యాబ్‌లు అందిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యారంగానికి పెద్ద పీట వేశారని ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. హెచ్ఎం కలువ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరికంతో ఏ ఒక్క విద్యార్థి విద్యకు దూరం కాకుడదనే ఉన్నత లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమ్మ ఒడి, విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్ మెంట్, వంటి అనేక పథకాలను అమలు చేసినట్లు చెప్పారు. కనిగిరి నియోజకవర్గంలో రూ. 10 కోట్ల విలువ చేసే ట్యాబ్‌లను అందచేస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, పలు విభాగాల నేతలు, ప్రజాప్రతినిధులు రంగనాయకుల రెడ్డి, డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ, దేవకి వెంకటేశ్వర్లు, దేవకి సత్యావతి, ఎంఈఓల సంఘ జిల్లా కార్యదర్శి దేవిరెడ్డి రామిరెడ్డి, ఎంఈఓలు రాజాల కొండారెడ్డి, యువీ నారాయణరెడ్డి, డీవీ సుబ్బారావు, డాక్టర్ రసూల్, నాగూర్‌బీ, దాసరి మురళి పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ గణతదినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, శ్రీహరిరెడ్డి, సిద్దారెడ్డి, మహేంద్రారెడ్డి పాల్గొన్నారు.


వెలిగండ్లలో అందిస్తున్న జెడ్పీటీసీ ఎంపీపీలు


ఉలవపాడులో అధికారులు, ప్రజాప్రతినిధులు

వెలిగండ్ల: జెడ్పీటీసీ గుంటక తిరుపతరెడ్డి, ఎంపీపీ రామన మహాలక్ష్మి, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ట్యాబులు పంపిణీ చేశారు. మాజీ జెడ్పీటీసీ సభ్యులు రామన తిరుపతరెడ్డి, ఎంఈఓలు దాసు ప్రసాదు, దేవిరెడ్డి రామిరెడ్డి, హెచ్ఎం రాఘవాచారి పాల్గొన్నారు.

ఉలవపాడు: ట్యాబ్‌లలో నిక్షిప్తమై ఉన్న సబ్జెక్టుతో నాణ్యమైన విద్యను అందిపుచ్చుకోవాలని కందుకూరు డిప్యూటీ ఈఓ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. జెడ్పీటీసీ చేవూరి అరుణ, వైస్ ఎంపీపీలు దాసరిరమణయ్య, సయ్యద్ ఫజుల్, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, ఎంఈఓలు ప్రసాదరావు, రమణయ్య పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే లక్ష్యం


వెలిగండ్ల: బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

వెలిగండ్ల: ప్రభుత్వ పథకాలతో పేదల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తోందని ఎమ్మెల్యే, ఎన్‌జీ రంగా వర్సిటీబోర్డ్ సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. కొటాలపల్లి సచివాలయ పరిధిలోని చొడవరం పంచాయతీలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గతంలో ఏప్రభుత్వం చేయని విధంగా ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో నివేశన స్థలం మంజూరు చేసి, సొంతింటి కలను సాకారం చేస్తున్న ఏకైక సీఎం జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ముందుగా ఎమ్మెల్యే బుర్రా, నాయకులకు స్థానిక నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. సర్పంచ్ ఎలికే నరేంద్ర యాదవ్, వెలిగండ్ల సర్పంచ్ టి. సురేష్‌బాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, మెడికల్ బోర్డ్ రాష్ట్ర సభ్యులు పెరుగు మురళీకృష్ణ, ఆరెకటిక చైర్మన్ దాదాకుమారి లక్ష్మి, ముదిరాజ్ రాష్ట్ర సభ్యులు కె.పద్మావతి, నాయకులు వై.నాగూర్ యాదవ్, టి.నాని, ఎలికే రమణయ్య, టి.దేవసహాయం, వెంకట్రామయ్య పాల్గొన్నారు.

విత్తన శుద్ధితో పంట దిగుబడిలో వృద్ధి


బీజామృతంతో విత్తన శుద్ధి చేస్తున్న ఐసీఆర్పీ శృతి

టంగుటూరు(సింగరాయకొండ): విత్తన శుద్ధితో నేల, విత్తనం ద్వారా తొలిదశలో ఆశించే తెగుళ్లను అరికట్టవచ్చని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఐసీఆర్పీ కాకర్లమూడి శృతి పేర్కొన్నారు. మండలంలోని ఎం.నిడమనూరు గ్రామంలో రైతు సూరిశెట్టి శ్రీనివాసులుకు చెందిన 2 ఎకరాల పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో శనగ పంట పండించడానికి ఆసక్తి చూపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం శనగ విత్తనాలను శుద్ధి చేయడానికి బీజామృతంను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తయారు చేశారు. ఐసీఆర్పీ శృతి మాట్లాడుతూ.. బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం వల్ల తొలిదశలో 15 రోజుల వరకు చీడపురుగులు దరిచేరవన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన శనగలను మార్కెట్ ధర కంటే 10 శాతం అధిక ధరతో టీటీడీ వారు కొనుగోలు చేస్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంకు పెద్దపీట వేసిందని, రాయితీపై విత్తనాల పంపిణీతో పాటు రైతు భరోసా కేంద్రాల్లో మద్దతు ధర ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఐసీఆర్పీ శృతి, రైతులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం


పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్


పామూరు: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ గంగసాని లక్ష్మి

కనిగిరి రూరల్: క్రీస్తు చేసిన బోధనలు అనుసరణీయమని ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాయంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే బుర్రా, ఎంపీపీ ప్రకాశం క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి, పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం విశ్రాంత హెచ్ఎం టీవి ప్రతాప్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఎంపీపీ ప్రకాశం మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ సామాజిక సాధికారత సాధించారన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్. మాణిక్యరావు, డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ, దేవకి వెంకటేశ్వర్లు, లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, జి. ధనుంజయ్, దేవకి రాజీవ్, దేవకి సత్యవతి, డాక్టర్ రసూల్, నాగూర్‌బీ, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

పామూరు: ఎంపీపీ గంగసాని లక్ష్మి పామూరు వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో శుక్రవారం ఏపీఎం రజనీకుమారి అధ్యక్షతన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు బీబీజాన్, సీసీలు గంగసాని భాస్కర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, దానియేలు, వీవోఏలు పాల్గొన్నారు.

కందుకూరు: క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించనున్నారు. పెద్ద ఎత్తున హాజరు కావాలని పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేయాలి


పొన్నలూరులో క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ

పొన్నలూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతం చేయాలని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు కోరారు. స్థానిక జెడ్పీ పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సచివాలయ పరిధిలో క్రీడాకారులకు అనుకూలమైన ఆట స్థలాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయా క్రీడలకు సంబంధించిన కోర్టులను కూడా సిద్ధం చేస్తున్నారన్నారు. ఆసక్తి ఉన్న యువకులు, క్రీడాకారులు పోటీల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కల్పన, ఎంఈఓలు రవిచంద్రబాబు, మారిబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, హెచ్ఎం వెంకట్రావు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు


సింగరాయకొండ ఆస్పత్రిలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో డాక్టర్లు

సింగరాయకొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మదర్‌ల్యాండ్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు సందేశాన్ని భక్తులకు వివరించారు. డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కట్ చేశారు. సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ ధీరేంధర్, డాక్టర్ చైతన్య కృష్ణ, డాక్టర్ వంశీధర్, డాక్టర్ తనూజ, డాక్టర్ లీనా రాఫెల్, హెల్త్ ఎక్స్‌టెన్షన్ అధికారి సయ్యద్ అక్బర్ బాషా, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ, సీహెచ్ఓ అనూష, వి.ఆశా, ప్రాజెక్టు సిబ్బంది జి.శుభకిరణ్, శ్రీధర్, నాగమణి, ఆశాసంధ్య, వెంకట్రావు, హైమవతి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించండి

- కొండపి పొగాకు బోర్డు వేలం అధికారి సునీల్‌కుమార్


పొగాకు తోటను పరిశీలిస్తున్న బోర్డు అధికారులు

కొండపి(సింగరాయకొండ): పొగాకు పంటకు ఈ ఏడాది డిమాండ్ తగ్గే అవకాశం ఉందని ఆశించిన ధరలు దక్కే పరిస్థితి లేనందున ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని కొండపి పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ సూచించారు. కొండపి మండలంలోని వెన్నూరు గ్రామంలో శుక్రవారం పొగాకు పంట నియంత్రణ, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బోర్డు వేలం నిర్వహణాధికారి మాట్లాడుతూ.. రైతులు తమకు నిర్ణయించిన పరిమాణంలోనే పొగాకు సాగు చేయాలని స్పష్టం చేశారు. భూమి సామర్థ్యాన్ని బట్టి పొగాకు విస్తీర్ణాన్ని తగ్గించుకోవాలని సూచించారు. అనంతరం పొగాకు తోటలను పరిశీలించి ఎర పంటలైన ఆముదం, బంతి, అవరోధ పంటలైన జొన్న, మొక్కజొన్న పంటలను వేయడం ద్వారా చీడపీడల నుంచి కాపాడుకోవచ్చన్నారు. పొగమల్లె నివారణ పద్ధతులను రైతులకు వివరించారు. రైతులకు టార్పాలిన్ పట్టలను పంపిణీ చేశారు. బోర్డు సీనియర్ గ్రేడింగ్ అధికారి సాయికుమార్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరం


డ్రోన్ వినియోగంపై రైతులకు వివరిస్తున్న వ్యవసాయ సిబ్బంది

పామూరు: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఊట్ల శ్రీనివాసులు అన్నారు. మండలంలోని వగ్గంపల్లె, దాదిరెడ్డిపల్లె పంచాయతీల పరిధిలో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయంలో డ్రోన్ వినియోగం, కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించారు. ఎంపీటీసీ సభ్యురాలు రెక్కల అనితారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి, సర్పంచ్‌లు దేవనబోయిన సుబ్బయ్య, పోలినేని శ్రీనివాసులు, బద్దిపూడి శారమ్మ, కోడూరి రామసుబ్బారెడ్డి, బద్దిపూడి మార్కు, మెడబలిమి శివరామయ్య పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి


కలికవాయలో రామానుజన్‌కు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


వెన్నూరు హైస్కూల్లో రామానుజన్‌కు నివాళి

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలం వెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యారాలు డి.భారతి మాట్లాడుతూ రామానుజన్ గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గణిత నమూనాలు, చార్టులు తయారు చేశారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు పంపిణీ చేశారు.

సింగరాయకొండ: మండలంలోని కలికవాయ ప్రాథమికోన్నత పాఠశాలలోహెచ్ఎం నిడమానూరి సురేంద్ర, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కె.మహాలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 113 గణిత ప్రాజెక్టులు ప్రదర్శించారు. టాలెంట్ టెస్టు నిర్వహించి ప్రతిభ కనబరచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయినులు టి.అంజమ్మ, ఎ.రాజ్యలక్ష్మి, పి.రాజసులోచన తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఎస్‌వో షేక్ రేష్మ, శీలంవారిపల్లె కదిరి వెంకట నరసయ్య, లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్లస్ హెచ్ఎం యస్ తిరుపతయ్య అధ్యక్షతన నిర్వహించారు.గణిత ఉపాధ్యాయలు యస్.వెంకటరామయ్య పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: గణిత శాస్త్రంలో టీఎల్ఎం ప్రదర్శ, వక్తృత్వ పోటీలు, క్విజ్ పోటీలు లఘు నాటిక పోటీలు నిర్వహించారు. హెచ్ఎంపాడు, మహమ్మదాపురం జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఎంఈఓ ఎస్ రమణయ్య, హెచ్ఎంలు జి వి. సురేష్ బాబు, శ్రీనివాసరావు విజేతలకు బహుమతులు అందజేశారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కందుకూరు : ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడులు


వలేటివారిపాలెం: మినుము పంట పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు


అనంతసాగరంలో మినుము పైరు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

కందుకూరు: ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతుల ద్వారా రసాయనిక ఎరువుల అవశేషాలు లేని నాణ్యమైన పంట దిగుబడులు సాధించవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి. ప్రసాద్‌బాబు అన్నారు. శుక్రవారం వెంకటాద్రిపాలెం ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఏపీఎం శ్రీనివాసులు, మాస్టర్ ట్రైనర్ సునీత, మాధవ, రాజా, రమేష్, ధనలక్ష్మి, రేవతి, అరుణ, సురేష్ పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: బడేవారిపాలెం, నూకవరంలో మండల వ్యవసాయ అధికారి హేమంత్‌భరత్‌కుమార్ రైతులతో కలిసి శుక్రవారం మినుము పంట పొలాలను పరిశీలించారు. వ్యవసాయ సహాయకులు ఖాదర్‌భాషా, ప్రభు, రైతులు పాల్గొన్నారు.

కందుకూరు రూరల్: మండలంలోని అనంతసాగరం, వెంకటాద్రిపాలెం గ్రామాల్లోని మినుము పంటలను మండల వ్యవసాయాధికారి వి.రాము శుక్రవారం పరిశీలించారు. వీఏఏలు బి.అభిశక్తి, కె.నాగరాజు,

ఇంటి వద్దకే వైద్యం

వలేటివారిపాలెం: మండలంలోని బడేవారిపాలెం సచివాలయ పరిధిలోని చెర్లోపాలెంలో వలేటివారిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి అధ్వర్యంలో శుక్రవారం ఇంటి వద్దకే వైద్యం కార్యక్రమం ఏర్పాటు చేశారు. 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. హెచ్‌వీ పద్మ, సూపర్‌వైజర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పామూరు: మండలంలోని బొట్లగూడూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. ఈమేరకు ఏఈ జిలానీ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య


విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ నిర్మల

జరుగుమల్లి: ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు సాంకేతికతో కూడిన నాణ్యమైన విద్య అందుతోందని ఎంపీపీ బెల్లం నిర్మల పేర్కొన్నారు. మండల పరిధిలోని పచ్చవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 44 మంది, కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 99 మంది 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను ఎంపీపీ పంపిణీ చేశారు. ఎంఈఓ శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ, జేసీఎస్ కన్వీనర్ తానికొండ రామచంద్రరావు, సొసైటీ అధ్యక్షుడు తానికొండ బ్రహ్మయ్య, సర్పంచి కొండాబత్తిన కృష్ణయ్య, పచ్చవ పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ ఎం. శ్రీను, పచ్చవ ఇన్ చార్జి హెచ్ఎం శ్రీనివాసరావు, కామేపల్లి స్కూల్ హెచ్ఎం అనూరాధ, విద్యా కమిటీ చైర్మన్ పూర్ణచంద్రరావు, వైఎస్సార్ సీపీ నాయకులు చాగంటి కొండయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

దాతల చేయూత అభినందనీయం


వేంపాడులో ఫర్నిచర్ అందజేస్తున్న దాతలు

పొన్నలూరు: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల చేయూత అభినందనీయమని హెచ్ఎం ఖాదర్‌బాషా పేర్కొన్నారు. మండలంలోని వేంపాడు ప్రాథమిక పాఠశాలకు గుంటూరుకు చెందిన దాతలు పోలిశెట్టి సోమసుందరం పొగాకు కంపెనీ ప్రతినిధులు రూ.20 వేల విలువైన బీరువా, కుర్చీలు, టేబుల్‌ను శుక్రవారం విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో పొగాకు కంపెనీ ప్రతినిధులు సురేంద్ర, విద్యాధరరావు, రామాంజనేయులు పాల్గొన్నారు.

పదో తరగతిలో ఉన్నత ఫలితాలు సాధించాలి


పాఠశాలలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఆర్‌జేడీ

పీసీపల్లి: రాబోయే పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలల కన్నా ఉన్నతమైన ఫలితాలు సాధించాలని ప్రకాశం జిల్లా ఆర్‌జేడీ, డిప్యూటీఈఓ సుబ్బారావు తెలిపారు. శుక్రవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పదో తరగతి విద్యార్థులు రాణించాలన్నారు. యేసుబాబు, శ్రీనివాసులున్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం


రమణమ్మకు చెక్కు అందిస్తున్న హుసేన్‌రెడ్డి, నాయకులు

పామూరు: సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. కంభాలదిన్నె గ్రామానికి చెందిన నీలం నరసింహం కిడ్నీ వ్యాధితో ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొంది ఆరోగ్యంగా ఉన్నాడు. ఈసందర్భంగా శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నరసింహం వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 90 వేల చెక్కును ఆయన భార్య నీలం రమణమ్మకు హుసేన్ రెడ్డి, నాయకులు అందజేశారు. ఖాదర్ బాషా, గట్లా విజయ భాస్కర్ రెడ్డి, నక్కా మాల్యాద్రి, జొన్నలగడ్డ గోవిందయ్య, పాలేటి ప్రేమ్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష


మాట్లాడుతున్న ఎంపీపీ ప్రకాశం, ఇన్‌చార్జి డీపీఓ శోభన్ బాబు

కనిగిరి రూరల్: పంచాయతీల్లోని నిధుల వినియోగం, పన్నుల వసూళ్లలో క్షేత్ర స్థాయిలో అధికారులు బాధ్యతగాయుతంగా వ్యవహరించాలని ఇన్‌చార్జి డీపీఓ జి. శోభన్ బాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం డివిజన్ స్థాయి పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం జరిగింది. డీపీఓ జి. శోభన్ బాబు 15వ ఆర్థిక సంఘ నిధుల వినియోగం, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై సమీక్షించారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఈఓఆర్‌డీ ఓ అన్నమ్మ, ఈఓఆర్‌డీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పాడి రైతుల అభివృద్ధే లక్ష్యం


గేదెల యూనిట్‌లను పరిశీలిస్తున్న పీడీ తేళ్ల రవికుమార్

కనిగిరి రూరల్: పాడి రైతుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని డీఆర్‌డీఏ పీడీ తేళ్ల రవికుమార్ అన్నారు. కొడిగుడ్లపాడులో స్త్రీనిధి రుణంతో గేదెలు కొనుగోలు చేసిన లబ్ధిదారుల యూనిట్‌లను శుక్రవారం పరిశీలించారు.ఈ సీజన్‌లో 2 వేల మందికి గేదెలు అందించే విధంగా లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. తొలుత పాడి రైతులు పొలరాణి, పోలా బుజ్జమ్మ తెచ్చుకున్న 2 గేదెలను పరిశీలించి, పూర్తి వివరాలను తెలుసుకున్నారు. ఏపీఎం జీవరత్నం, సీసీలు జిలాని, సుబ్రహ్మణ్యం, డీఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్నారు.